విశాలాంధ్ర
అనకాపల్లి
సోమవారం 28, ఏప్రిల్ 2025

తెలుగుదేశం పార్టీ పెంటకోట గ్రామ శాఖ అధ్యక్షుడిగా గేదెల అప్పలరాజు

విశాలాంధ్ర-పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలంలోని పెంటకోట గ్రామ శాఖ అధ్యక్షుడిగా గేదెల అప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన సమావేశంలో అప్పలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అప్పలరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు, చేపల అప్పలరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నారపాడు పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా రొంగలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని నారపాడు పంచాయతీలో పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, ఏపీ ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆదేశాల మేరకు ఆదివారం టిడిపి గ్రామ కమిటీ ఏర్పాటు ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అనకాపల్లి యాదవ సంఘం అధ్యక్షులు భరణికాన సాయినాథ రావు, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ సర్పంచ్ కె .కృష్ణంరాజు సమక్షంలో గ్రామ కమిటీ వేశారు. గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులుగా రొంగలి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఈగల వెంకట్ ,కార్యదర్శిగా ఆకుల నాగేశ్వరరావు, కార్యనిర్వహణ సభ్యులుగా సాడి శ్రీనివాసరావు, ఎస్.వి.సత్యనారాయణ ,జొన్నాడ రాజేష్, వంగలపూడి కనకరాజు, కార్యవర్గ సభ్యులు బట్ట వెంకట్, నామాల అప్పారావు, చింతాడ సన్యాసిరావు, కోశాధికారి గవిరెడ్డి అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో నారపడు పంచాయతీ తెలుగుదేశం సీనియర్ నాయకులు బలిరెడ్డి నూకరాజు, కొరుపోలు గోవింద్, కోటిని తాతారావు, ఎర్ల శ్రీనివాసరావు, రాజాన శ్రీనివాసరావు, రొంగలి వెంకటరమణమూర్తి, రొంగలి ముసలినాయుడు, గాజుల వెంకటరమణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనూకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని ఆసకపల్లి పంచాయతీ, ఎరుకునాయుడు పాలెం శివారు కర్రివానిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి నేల పండగ సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు ,పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు కూటమి నాయకులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసకపల్లి పంచాయతీ సర్పంచ్ కర్రి నర్సింగరావు ,ఎంపీటీసీ కర్రీ అప్పారావు, కూటమి నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, మండల అధ్యక్షులు కర్రి కనకరాజు, బర్నికాన సాయి నాథరావు, శరగడం రాము, మామిడి శంకర్రావు,మామిడి కొండజి,గండి దుర్గాప్రసాద్ ,గవర అప్పారావు, గవర సత్యనారాయణ, ఈపు అప్పలరాజు, కర్రి శ్రీను, సింగంపల్లి శ్రీను, బైలపూడి దేముడు,,గొర్లి కుమార్ స్వామి, కాపు శెట్టి ప్రసాద్, నునగొప్పల రమేష్, లొట్ల శ్రీను, తమరాన సూరిబాబు, సాలాపు తాతబాబు, కర్రీ కృష్ణ,కర్రి త్రినాధ్ కనుగుద్ది కనకరాజు, కిల్లి వెంకట సత్తి నారాయణ,జెట్టి ప్రసాద్, దాసరి రాము, మేడపాటి రాము, కోటాన రమణ , ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంటకోట కల్వర్టు నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని మత్స్యకార గ్రామమైన పెంటకోట గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణానికి రూ.75 లక్షలు నిధులు మంజూరైనట్లు పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, ఆ గ్రామ టిడిపి నాయకులు చిక్కాల శ్రీను తెలిపారు. ఈ మేరకు ఆర్ అండ్ బి శాఖ నుండి నిధులు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వులను పత్రికలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టు లేకపోవడం వల్ల రాకపోకలు చేసేందుకు పెంటకోట గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వంగలపూడి అనిత కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, ప్రభుత్వం మారిపోవడంతో పనులు జరగలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరుకు హెూం మంత్రి వంగలపూడి అనిత కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పెంటకోట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఉగ్రాదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ

విశాలాంధ్ర-మునగపాక: కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి దుర్మార్గమైన చర్యగా గ్రామీణ యువజన మందిరం అధ్యక్షుడు ఆడారి శ్రీకాంత్ పేర్కొన్నారు. గ్రామీణ యువజన మందిరం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల చేతిలో మరణించిన పర్యాటకులకు సంతాపంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులనే లక్ష్యంగా చేసుకొని నరమేధానికి పాల్పడిన జీహాదీయులను ప్రపంచంలో ఎక్కడున్నా వెదికి నిర్మూలించాలని దేశ ప్రజలందరూ ప్రభుత్వం వెంటే ఉంటుందని అన్నారు. ఇటువంటి సమయంలో భారతీయులంతా ఒకేమాటగా నిలవాలని చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాడి ముసిలి నాయుడు, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, టెక్కలి పరశరాం, మళ్ల జోగారావు, దాడి అప్పలనాయుడు, బూడిద శ్రీనివాసరావు, పూసర్ల సత్యనారాయణ, ఆడారి సూర్య చంద్రరామారావు, ఆడారి లక్ష్మణరావు,ఆడారి కాశిబాబు, దాడి శివ, శరగడం జగన్, బొడ్డేడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : జమ్ము కాశ్మీర్లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా పరవాడ సినిమాహాల్ కూడలిలో ఆదివారం కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టాలని డిమాండ్ చేసారు. సీఐటీయు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడం అమానుషం అన్నారు. ఉగ్రవాదుల చర్య పిరికిపందర్యగా అభివర్ణించారు. మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. పర్యాటకులను కిరాతకంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద గుంపులను మట్టుబెట్టి ఇలాంటి దుశ్చర్యలకు మరోసారి పాల్పడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి సన్యాసినాయుడు, కన్నూరు నాయుడు, బి.శ్రీను, లచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి యోగ శిక్షణ ఎంతో ఉపయోగం

యోగ శిక్షకులు దీపక్ బలగ

విశాలాంధ్ర-గొలుగొండ : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని మానసిక పరిపక్వత, ఆయువు ఆరోగ్యం ఆనందం తింపొందాలంటే యోగతోనే సాధ్యమవుతుందని యోగా శిక్షకులు దీపక్ బలగా అన్నారు. గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ గ్రామంలో ఉన్న విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు నందనవనములో ఈనెల 28 నుండి నెల రోజులపాటు యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీపక్ బలగా తెలిపారు. ఉదయం ఐదు గంటల నుండి 6 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయన్నారు. యోగ పై ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సొంత యోగ మ్యాట్ తో శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా సూక్ష్మ వ్యాయామాలు ప్రాథమిక ఆసనాలు సూర్య నమస్కారాలు ప్రాణాయామములు నేర్పించబడతాయని ఇతర వివరాలకు 9704005658 నెంబర్ సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

భద్రతా వైఫల్యం వల్లే ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి...

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్

విశాలాంధ్ర-పాయకరావుపేట : జమ్మూ కాశ్మీర్ ఫహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి భారత ప్రభుత్వ భద్రత వైఫల్యమే కారణమని, ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని, తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. కృష్ణ స్వరూప్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హత్యకాండపై పలు అనుమానాలు దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయని తెలిపారు. 200 కిలోమీటర్ల నుండి టెర్రరిస్టులు దేశంలో చొరబడి మిలిటరీ జవాన్ల రూపంలో రావడం పట్ల మిలటరీ అధికారులు, కేంద్ర నిఘా వ్యవస్థ, ఇంటిలిజెన్సీ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశం లేదని, కేవలం దేశ సంపదలను అంబానీ, ఆదాని కార్పొరేట్ వర్గాలకు దోచి పెట్టడం కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశ సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. హత్యకాండపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత జ్యూడిషల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టెర్రరిస్టుల జరిపిన కాల్పుల్లో 26 మంది టూరిస్టుల్లో ఇద్దరు ముస్లింలు, ఇద్దరు క్రైస్తవ మతస్థులు చనిపోయి ఉన్నారన్నారు. టెర్రరిస్టులు జరిపిన దాడులను ఎదిరించి పోరాడి చాలా మంది టూరిస్ట్ ల ప్రాణాలు కాపాడిన ఆదిల్ హుస్సేన్ తన ప్రాణాలను సైతం త్యాగం చేశారని భారత పౌర సమాజం గమనించాలన్నారు. దాడులు జరిగినప్పుడల్లా హిందువులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే బిజెపి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ ప్రచార చర్యలను మానుకోవాలన్నారు. ఆర్మీలో ఇప్పటికే దాదాపు రెండు లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గత ఐదేళ్లగా ఈ పోస్టులను భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం వల్లే ఈ దారుణాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయమై ఇప్పటికే మిలటరీ మాజీ అధికారులు అభిప్రాయాన్ని ప్రకటించారన్నారు. భారత సరిహద్దులు చుట్టూ భూభాగాన్ని దురాక్రమణ చేయడానికి ఇప్పటికే చైనా, పాకిస్తాన్ వంటి దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహించిందని ప్రశ్నించారు. అమెరికా వంటి దేశంతో భారత్ కు సరైన దౌత్య సంబంధాలు లేవని, దీనికి కేంద్ర ప్రభుత్వం చేతగానితనమనీ కృష్ణ స్వరూప్ అన్నారు.

అంబేద్కర్, జ్యోతిరావు పూలేల స్ఫూర్తిని స్వీకరిద్దాం

దళిత విముక్తి ఆధ్వర్యంలో అంబేద్కర్, పూలే జయంతి సందర్భంగా సామాజిక చైతన్య సభ

విశాలాంధ్ర-చోడవరం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తిని స్వీకరించాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. చోడవరం ప్రేమ సమాజంలో ఆదివారం దళిత విముక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్, పూలేల జయంతి సందర్భంగా సామాజిక చైతన్య సభను నిర్వహించారు. దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాకవరపాలెం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కొరివి సుందరరావు, దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, భారత నాస్తిక సంఘం అధ్యక్షుడు జీడి సారయ్య, ఎం.ఎస్. బుద్ధ, దళితనాయకుడు దేవుడు మాస్టారు, దళిత విముక్తి ప్రతి నిధులు బంకపల్లి అప్పారావు, బి. సన్యాసమ్మ తదితరులు అంబేద్కర్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పౌరుల హక్కుల రక్షణకు రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. అప్పటి వరకు దళిత, బహుజన, మైనారిటీ మహిళలు, కార్మిక, కర్షక, పేదలకు తగిన హక్కుల లేవని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అంటరానితనం నిషేధంతో పాటు స్వేచ్ఛ, సమానత్వాలు లభించాయని తెలిపారు. కానీ నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా దగా చేశారన్నారు. ఇప్పటికీ అంటరానితనం, దళితులపై హంతక దాడులు, కుల అణిచివేత తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయని, దశాబ్దాలు గడుస్తున్నా పలు కేసుల్లో న్యాయం జరగట్లేదని పేర్కొన్నారు. మనువాద పాలకులు రాజ్యాంగాన్ని మార్చివేసి కుట్రకు పాల్పడుతున్నారని దుయ్య బట్టారు. అంబేద్కర్ కృషి మూలంగా అమల్లోకి వచ్చిన రిజర్వేషన్లు నేడు ప్రభుత్వ రంగ పరిశ్రమలు,సంస్థల ప్రవేటీకరణ వల్ల కనుమరుగయ్యే ప్రమాదం వచ్చిందన్నారు. దేశ సంపద ఒకే చోట పోగు పడకూడదని అందరికీ పంపిణీ జరగాలని భారత రాజ్యాంగం చెబుతుంటే దానికి భిన్నంగా ఆదానీ, అంబానీతోపాటు పలు కార్పొరేట్ల చేతిల్లో దేశ సంపద పోగుపడుతుందని ఇది రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొన్నారు. మనుస్మృతి వల్ల విద్యా,విజ్ఞానం కొందరికే పరిమితమైన నాటి సమాజంలో అందరికీ దక్కాలని గొంతెత్తిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తన బాబూ జీవిత సహచరి సావిత్రిబాయి పూలేతో కలసి అనేక పాఠశాలలు స్థాపించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, పేదలకు విద్య నందించిన మహా ఉపాధ్యాయులన్నారు. మనుషుల మధ్య అసమానతలు మూలమైన మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ పాలనతో మనువాదాన్ని తిరగతోడే కుట్ర కొనసాగుతోందన్నారు. మైనార్టీలు, దళితులపై దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగపరంగా వారు సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో కె. కుమార్,యు శివ, ద్వారకా నగర్ సంక్షేమ సంఘం హుస్సేన్, బొడయ్య, రెహమాన్, గొల్లయ్య, చిన్న, రాజబాబు, పల్ల శ్రీను, తారాభీ, అప్పయ్యమ్మ, ద్వారాకానగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా యస్ .రాయవరం నూకాంబిక అమ్మవారి జాతర

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ రాయవరంలో నూకంబిక అమ్మవారి జాతర వైభవంగా జరిగింది గంధ అమావాస్య సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే ఆలయం కు భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కలు తీర్చుకున్నారు .జాతర సందర్భంగా ఉత్సవ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా భావన ఋషి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చిన్న లడ్డూలు, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పులిహెూర ప్రసాదం అందజేశారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపుతో తప్పెట గుళ్ళు, శక్తి వేషాలు మ్యూజికల్ బ్యాండ్, తోలు డప్పులు, తీన్ మార్ ,గరగల డాన్స్ ,కాంతార డాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ మంచినీరు రస్నా వంటి పానీయాలు భక్తులకు ఇవ్వడం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టారు .సీఐ ఎల్ రామకృష్ణ, ఎస్సై ఏ విభూషణరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. నూకంబిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఎంపీపీ వెంకటలక్ష్మి ,జడ్పిటిసి కాకర దేవి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదకుమారి ,వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ,చోడిపల్లి అప్పన్న , జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి తదితరులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ దుబాసి రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలో పేట సూది పురం , కొరుప్రోలు తదితర గ్రామాల్లో నూకాంబిక అమ్మవారి పండుగ ఘనంగా జరుపుకున్నారు .

సూరపురాజు చెరువులో అక్రమంగా చెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని గొటివాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 16 లోగల సూరపురాజు చెరువు గర్భంలో చెట్లను అక్రమంగా నరికివేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెందుర్తి నియోజకవర్గ వైసీపీ నాయకులు గండి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన సూరపు రాజు చెరువును ఆదివారం సందర్శించి నరికివేసిన చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ సూరపు రాజు చెరువు సాగునీటి సంఘం పాలకవర్గం, పంచాయితీ పాలకవర్గం, ఆయుకట్టు రైతులకు, గ్రామ ప్రజలకు తెలియకుండా చెరువు గర్భంలో సోషల్ ఫారెస్ట్ వారు గతంలో వేసిన నీలగిరి, మద్ది, నేరేడు చెట్లు నరికి వేయడం అన్యాయమని ఆరోపించారు. ఈ విషయమై గ్రామస్తులు జిల్లా కలెక్టర్, ఆర్డిఓలకు స్పందన లో ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. చెట్లను నరికి వేసిన వారిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని, లేకుంటే న్యాయ స్థానాన్ని ఆశ్రయించి ధోషులను చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ గోలజాన దుర్గాప్రసాద్, ఇరోతి చిన అప్పలనాయుడు, లగిశెట్టి కుమార్, సత్యారావు, లగిశెట్టి అప్పలరాజు ,సాలాపు శ్రీను, ఇరోతి అప్పారావు, సాలపు సత్యారావు, సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఢెడ్డం ప్రసాదరావు, మాజీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, ఐడి బాబు, యర్ల నాయుడు, ఎమ్మెల్యే దేముడు, అప్పికొండ సత్యనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన, ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కె.కోటపాడు : అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏ.కోడూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ట్రస్ట్ ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. అనంతరం రక్త దాతలకు ప్రశంస పత్రాలు, మేమొంటోలను ప్రధానం చేశారు. ఈ రక్తధాన శిబిరానికి స్థానికంగా ఉన్న యువకులు స్వచ్ఛందంగా వచ్చి 25 మంది రక్తదానం చేశారు. ఈ ప్రాంతంలో శస్త్ర చికిత్సలు, ప్రమాదాలు జరిగినప్పుడు మహిళలు కాన్పు సమయంలో వారి ప్రాణాలు కాపాడటం కోసం రక్తం అవసరమైనపుడు ఇటువంటి కాంప్ లు చాలా ఉపయోగపడుతున్నాయి అని ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు అన్నారు. ఈ మెగా రక్తధాన శిబిరం జయప్రదం చేసిన రక్తదాతలు కు, సబ్ ఇన్ స్పెక్టర్ లక్ష్మి నారాయణ, స్థానిక పెద్దలు, సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు సహాయ సహకారాలు అందించారు. అలాగే శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంప్ లో 68 మంది రోగులు చూపించు కున్నారు. ఇందులో 26 మంది ని ఆపరేషన్ నిమిత్తం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి బస్ లో తీసుకెళ్లారు. అవసరం అయిన వారికి చుక్కల మందులు, మందులు ఇవ్వడం జరిగింది. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కాంప్ డిప్యూటీ మేనేజర్ అరుణ్ కుమార్ , డాక్టర్ జాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కు నాయుడు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు స్థానిక ఎంపీటీసీ లు , సర్పంచ్ లు, ఇంచార్జ్ హెచ్ ఎం. శివ ప్రసాద్ , వందే భారత్ బ్లడ్ బ్యాంక్ ఎం డి వినోద్ బాలు, లెక్కల మల్లేశ్వర రావు , సూరెడ్డి బాబురావు , దొగ్గ ఎరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జూన్ 6 వరకు వేసవి ఓరియంటేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర-చీడికాడ : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నేటి నుండి జూన్ 6వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నమని గ్రంథాలయ అధికారిణి యం.యస్.యల్. జోగేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కథలు చెప్పడం పుస్తకాలు చదివి వినిపించడం డ్రాయింగ్ పెయింటింగ్ జనరల్ నాలెడ్జి క్విజ్ తదితర విషయాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఉత్సాహ వంతులైన యువత పదవీవిరమణ పొందినవారు ఈకార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈకార్యక్రమన్ని జయప్రదం చేయాలన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శాఖ

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఈ నెల 28 నుండి జూన్ 6వరకు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ కే. జగన్నాథం ఆదివారం తెలిపారు. ఈ శిబిరంలో కథలు చెప్పించడం, పుస్తక పఠనం, డ్రాయింగ్, క్రాఫ్ట్, సంగీతం, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత కార్యక్రమాలను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నేర్పిస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయానికి పంపించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అచ్యుతాపురం : స్థానిక గ్రంథాలయంలో నేటి నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి డి కోటేశ్వరరావు అన్నారు . ఆదివారం గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవులలో గ్రంథాలయంలో ఆటలు పోటీలు, వ్యాసరచన పోటీలు, డిబేట్ వంటి కార్యక్రమాలు రిసోర్స్ పర్సన్ తో నిర్వహిస్తామన్నారు. ఈ వేసవిజ్ఞాన శిబిరాలను పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

కొత్త రేవుపోలవరంలో వేసవి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో కొత్త రేవు పోలవరం గ్రామంలో వేసవి క్రీడా పోటీలను ప్రారంభించారు మాజీ సర్పంచ్ చోడిపల్లి బంగారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ తదితర పోటీల క్రీడాకారులకు క్రీడా దుస్తులను శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ ప్రైవేట్ స్కూల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సీతారామరాజు చేతుల మీదగా అందజేశారు. మాజీ చోడిపల్లి బంగారి సుమారు లక్షా 50 వేల రూపాయల సొంత నిధులతో ఈక్రీడాపోటీల్లో గెలిచే వారికి బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే వచ్చిన క్రీడాకారులు అందరికీ ఆహారం కూడా ఆహారం పానీయాలు ఇవ్వడంతోపాటు క్రీడాలని మంచి ప్రతిభ కనబరిచిన వారికి నగదు రూపం బహుమతులు ఇస్తామని తెలిపారు.

పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన రామ గాయిత్రికి సన్మానం

విశాలాంధ్ర-చోడవరం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు (590/600) సాధించిన

స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని ఏ.రామ గాయత్రిను ఆదివారం స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి, అత్యధిక మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించడం లో భాగమని తెలిపారు. రామ గాయత్రీ కి సన్మానం చేసిన వారిలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లిబాబు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పప్పు శీను, ఎంపీటీసీ చిన్న, విస్సు, శ్యాము, కుల్లన్న తదితరులు పాల్గొన్నారు.